క్లుప్తంగా

తాగునీటి సమస్య పరిష్కారం



నూతన బోరుమోటారు, పంపుసెట్ బిగిస్తున్న దృశ్యం

కదిరి అర్బన్: కుమ్మరవాండ్లపల్లి హమాలీ క్వార్టర్స్‌లో నెలకొన్న నీటి ఎద్దడి పరిష్కారమైంది. ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి ఆదేశాల మేరకు సర్పంచ్ శాంతాబాయ్ పంచాయతీ నిధులు రూ.3 లక్షలతో శనివారం నూతన బోరు మోటారు, పంపుసెట్ ఏర్పాటు చేయించారు. వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణికంఠనాయక్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ స్వామి, శశి పాల్గొన్నారు.

నవ సమాజ ఫెడరేషన్ కమిటీ ఎంపిక

ఓడీ చెరువు: నవ సమాజ ఫెడరేషన్ (ఎన్‌ఎస్‌ఎఫ్) సమావేశం శనివారం ఓడీ చెరువులో జరిగింది. ఈ సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నాగేళ్ల సురేష్, కార్యదర్శిగా రాజు, ఉపాధ్యక్షుడిగా యశ్వంత్‌కుమార్, జాయింట్ సెక్రటరీగా ఆనంద్, సభ్యులుగా మణికంఠ నాయుడు, సురేష్‌ను ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు రమేష్‌నాయుడు తెలిపారు. విద్య, వైద్యం ఉపాధి కల్పనలో తమ సంఘం ముందుంటుందన్నారు. విద్యార్థుల హక్కుల సాధనకు కృషి చేస్తామన్నారు.

బాధ్యతాయుతంగా పని చేయాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ గంగావతి

చెన్నేకొత్తపల్లి: సచివాలయ ఉద్యోగులు బాధ్యతాయుతంగా పని చేయాలని ఎంపీడీఓ గంగావతి ఆదేశించారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించే బాధ్యత సచివాలయ ఉద్యోగులదే అన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ అనూరాధ, జెడ్పీటీసీ గోవింద రెడ్డి, ఎంపీపీ అంజలి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పండ్ల తోటల సాగుపై ఆసక్తి చూపండి

ధర్మవరం రూరల్: ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల సాగుకు చిన్న, సన్న కారు రైతులు ఆసక్తి చూపాలని ఎంపీడీఓ సాజన్య కుమారి సూచించారు. మల్కాపురం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చీనీ మొక్కల పెంపకం కోసం చేపట్టిన గుంతలు తీసే పనులను ఎంపీడీఓ శనివారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ 5 ఎకరాలు లోపు ఉన్న చిన్న, సన్న కారు రైతులు పండ్లతోటల సాగుకు ఏపీఓను సంప్రదించాలని సూచించారు.


ఆంజనేయస్వామి సన్నిధిలో డీఎస్పీ పూజలు



డీఎస్పీ శ్రీలతకు స్వామి వారి చిత్రపటాన్ని అందజేస్తున్న దృశ్యం

నల్లచెరువు: మండల పరిధిలోని శ్రీ పాలపాటి దిన్నె ఆంజనేయస్వామిని శనివారం కదిరి డీఎస్పీ శ్రీలత దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ దేవరింటి భాస్కర్ రెడ్డి డీఎస్పీకి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ విశిష్టతను వివరించి స్వామి వారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను అందజేశారు. నల్లచెరువు ఎస్‌ఐ వరలక్ష్మి పాల్గొన్నారు.

నాడు–నేడు పనుల పరిశీలన



నాడు–నేడు పనులను పరిశీలిస్తున్న ఆర్‌జేడీ రవి, ఆర్‌ఐఓ సురేష్‌బాబు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను ఆర్‌జేడీ రవి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో జరుగుతున్న నాడు–నేడు పనులను పరిశీలించారు. అడ్మిషన్లు, రిజిస్టర్లను పరిశీలించారు. అధ్యాపకుల టీచింగ్, డైరీలను పరిశీలించి విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందించాలని ఆదేశించారు. ఆర్‌ఐఓ సురేష్‌బాబు, డీవీఈఓ రఘునాథ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మికాంత్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



గొర్లవాండ్లపల్లిలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి

- ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి

నల్లచెరువు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆధ్వర్యంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. గొర్లవాండ్లపల్లి, గోరంట్లపల్లి గ్రామాల్లో శనివారం జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇంటింటికీ తిరుగుతూ సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు జరిగిన లబ్ధిని వివరించారు. పరిష్కారానికి నోచుకోని సమస్యలుంటే తెలియజేయాలన్నారు. సీసీ రోడ్డు, కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయాలని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా స్థిరపడాలనే ఉద్దేశంతో జగనన్న అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ప్రజలకు జరుగుతున్న మంచిని చూసి ఓర్వలేని చంద్రబాబు ఎల్లో మీడియాను అడ్డు పెట్టుకొని ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలెవరూ చంద్రబాబు మాటలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కె.రమణారెడ్డి, ఎంపీడీఓ శకుంతల, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, సర్పంచ్ బికారి సాబ్, ఎంపీటీసీలు నరసిహారెడ్డి, భాస్కర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగభూషణ, డైరెక్టర్లు చంద్రశేఖర్‌రెడ్డి, ఆదిమూర్తి, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్, నాయకులు డాక్టర్ శంకర్, సమీఉల్లా, రఘునాథరెడ్డి, రవీంద్రారెడ్డి, నాగబయ్యారెడ్డి, రమణారెడ్డి, రంగారెడ్డి, వై.రమణారెడ్డి, ఉత్తారెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నరసింహారెడ్డి, రాజశేఖర్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఆనంద్‌రెడ్డి, ఉత్తన్న, మాజీ సర్పంచులు రవికుమార్‌రెడ్డి, సుధాకర్, విశ్వనాథ్ రెడ్డి, సానే హరినాథ్‌రెడ్డి, మంజునాథ, హరి, డీలర్ రామ్మోహన్‌రెడ్డి, హోటల్ మల్లిరెడ్డి, మధు వాల్మీకి పాల్గొన్నారు.

జగనన్న పాలనలో లబ్ధిపొందని కుటుంబమే లేదు



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి: గడిచిన నాలుగున్నరేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటికే తీసుకొచ్చిందని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. బుక్కపట్నంలో శనివారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సుందరయ్య కొట్టాల నుంచి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి ఇంటికీ వెళ్లి వృద్ధులు, మహిళలను ఆప్యాయంగా పలకరించి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. పాదయాత్ర సమయంలో, ఎన్నికల సమయంలో జగనన్న ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చారన్నారు. ప్రభుత్వం నుంచి లబ్ధి పొందని కుటుంబమే లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ నాగలక్ష్మి, ఉప సర్పంచ్ గౌరమ్మ, జిల్లా యూత్ నాయకుడు గోవర్ధన్‌రెడ్డి, జిల్లా అగ్రీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, తహసీల్దార్ కరుణాకర్, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎస్‌ఐ నరసింహుడు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి సిద్దరాంపురం కేశప్ప, సొసైటీ అధ్యక్షుడు రామలింగారెడ్డి, మాజీ అధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ పార్వతి, ఎంపీటీసీ పద్మావతి, వైఎస్సార్‌సీపీ మండల మైనార్టీ కమిటీ అధ్యక్షుడు కదీర్, మండల బీసీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు కేశప్ప, రామమోహన్, పతంజలి, గ్రామ కమిటీ అధ్యక్షుడు తల్లం మల్లికార్జున, మహమ్మద్ రఫీ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మహేశ్, నాగభూషణ, రంగారెడ్డి, చిట్రా నారాయణస్వామి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ‘జగనన్న సురక్ష’



ఎన్‌పీకుంట: ‘జగనన్న సురక్ష’ విధివిధానాలు వివరిస్తున్న ఎంపీడీఓ ఆదినారాయణ



ఓడీ చెరువు: మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి రమేష్



కనగానపల్లి: మాట్లాడుతున్న డీఎల్‌డీఓ వెంకటశివారెడ్డి

ఎన్‌పీకుంట: ప్రజా సమస్యలను సంతృప్త స్థాయిలో పరిష్కరించడం, అర్హులెవరూ మిగిలి పోకుండా పథకాలను అందించడం కోసమే ‘జగనన్న సురక్ష’ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెడుతోందని ఎంపీడీఓ ఆదినారాయణ, తహసీల్దార్ రవినాయక్ అన్నారు. జూలై 1 నుంచి జరగనున్న జగనన్న సురక్ష కార్యక్రమం విధివిధానాలపై స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శనివారం వలంటీర్లు, పంచాయతీ కార్యదర్శులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయాల ద్వారా ప్రజలకు అందించే సేవలలో సంక్షేమ పథకాలు కానీ, ఇతర సర్టిఫికెట్లు కానీ అర్హులైనప్పటికీ సరైన సమయంలో లబ్ధి పొందలేకపోయిన వారిని వలంటీర్ల ద్వారా గుర్తించి వారి సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలన్నారు. వలంటీర్ల ద్వారా గ్రామాలలోని ప్రతి ఇంటిలో సమస్యలపై వినతులు స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈఓఆర్డీ మనోహర్, పంచాయతీ కార్యదర్శులు, వాటంలీర్లు పాల్గొన్నారు.

కనగానపల్లి: స్థానిక సమస్యలను పరిష్కరించి, ప్రజలను సంతృప్తి పరిచేందుకు చేపట్టిన ‘జగనన్న సురక్ష’ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని డీఎల్‌డీఓ వెంకటశివారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ అలివేలమ్మ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమంపై సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ పాల్గొన్నారు.

కదిరి అర్బన్: త్వరలో ప్రారంభం కానున్న జగనన్న సురక్ష కార్యక్రమం అమలుపై పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌ఓలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వలంటీర్లకు శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో శిక్షణ ఇచ్చారు. తహసీల్దార్ నటరాజ్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ అంజనప్ప పాల్గొన్నారు.

ఓడీ చెరువు: జగనన్న సురక్ష కార్యక్రమంపై ఎంపీడీఓ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి రమేష్ సమావేశం నిర్వహించారు. వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించాలన్నారు. తహసీల్దార్ శ్రీధర్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రెడ్డెప్ప, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి షామీర్‌బాషా పాల్గొన్నారు.

బత్తలపల్లి: ఎంపీడీఓ శ్రీదేవి, ఈఓఆర్డీ దివాకర్ శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై ఒక రోజు శిక్షణా తరగతులను నిర్వహించారు. గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, గృహసారథులు నిర్వహించాల్సిన విధి నిర్వహణపై వివరించారు.

తనకల్లు: స్థానిక ఎస్‌ఎంఎస్ ఫంక్షన్‌హాల్‌లో శనివారం ఎంపీడీఓ పూల నరసింహులు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి వలంటీర్ తనకు కేటాయించిన 50 కుటుంబాల్లో ఎవరికి ఏఏ ధ్రువీకరణ పత్రాలు అవసరమో గుర్తించాలన్నారు. కార్యదర్శులు, వీఆర్వోలు, డిజిటల్ అసిస్టెంట్లు, వలంటీర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తహసీల్దార్ మధునాయక్, ఈఓఆర్డీ ఆనందయ్య పాల్గొన్నారు.

తలుపుల: జగనన్న సురక్ష కార్యక్రమంపై స్థానిక ఐకేపీ కార్యాలయంలో ఎంపీడీఓ రామానాయక్, తహసీల్దార్ మునిస్వామి సంబంధిత అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈఓపీఆర్డీ శకుంతల, ఈఓ మాధవరెడ్డి పాల్గొన్నారు.

నల్లచెరువు: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ రమణారెడ్డి, ఎంపీడీఓ శకుంతల ఆధ్వర్యంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమంపై సచివాలయ సిబ్బందికి, రెవెన్యూ అధికారులకు వలంటీర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

నల్లమాడ: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమం ఉద్దేశమని ఎంపీడీఓ కొండన్న తెలిపారు. కార్యక్రమంపై ఎంపీడీఓ భవనంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఎంపీపీ డుంగావత్ సునీతాబాయి, వైస్ ఎంపీపీ కే. సూర్యనారాయణ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కుళ్లాయినాయక్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు: జగనన్న సురక్షా కార్యక్రమంలో భాగంగా సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు పరిష్కరించాలని మండల ప్రత్యేక అధికారి శివరంగప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశమై విధి విధానాలపై అవగాహన కల్పించారు. తహసీల్దార్ రామాంజనేయులురెడ్డి, ఎంపీడీఓ సిద్దారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

గాండ్లపెంట: జగనన్న సురక్ష పథకంపై ఈఓఆర్డీ సునీత, తహసీల్దార్ రవి శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో 7 సచివాలయాల ఉద్యోగులు, వలంటీర్లు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.

ప్రతిభావంతులకు సత్కారం



ధర్మవరం: విద్యార్థినులు లత, వర్షికను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతరెడ్డి



లక్ష్మీప్రసన్నకు నగదు బహుమతి అందజేస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు, ఎమ్మెల్యే తిప్పేస్వామి

ధర్మవరం: ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చూపిన ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు లత, వర్షికకు ఆణిముత్యాలు పథకానికి ఎంపికయ్యారు. శనివారం పుట్టపర్తిలోని జెడ్పీహెచ్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఆణిముత్యాలు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి ఈ ఇద్దరు విద్యార్థినులకు రూ.50వేలు చొప్పున నగదు, ప్రశంసా పత్రాలు అందించారు. కళాశాల విద్యార్థులు ఆణిముత్యాలు కింద బహుమతులు అందుకోవడం గర్వకారణంగా ఉందని ప్రిన్సిపల్ లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు.

తలుపుల: ఇంటర్ ఫలితాల్లో కేజీబీవీల్లో జిల్లా టాపర్‌గా నిలిచిన తలుపుల కేజీబీవీ బైపీసీ విద్యార్థి కే.లక్ష్మీప్రసన్నకు రూ.50 వేలు, మూడో బహుమతికి ఎంపికైన ఇదే పాఠశాలకు చెందిన టెన్త్ విద్యార్థిని తారాకు రూ.15 వేలు అందజేశారు. బహుమతులు రావడానికి కృషి చేసిన కేజీబీవీ ఎస్‌ఓ మోహనమ్మను, విద్యార్థినుల తల్లిదండ్రులను సన్మానించారు.

నల్లచెరువు: తవళంమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఎంఈఓ తిరుపాల్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. టెన్త్‌లో ఉత్తమ మార్కులు సాధించిన కె.అక్రంబాషా, సి.శిల్పా.ఆర్.సాయికుమార్‌ను సత్కరించి నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. హెచ్‌ఎం బాల నరసింహం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేస్తున్న ఆర్డీవో రాఘవేంద్ర, డీఎస్పీ శ్రీలత తదితరులు

కదిరి అర్బన్: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడంతోపాటు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారని, వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆర్డీఓ రాఘవేంద్ర సూచించారు. శనివారం స్థానిక వేమన ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో హరితనేస్తం సంస్థ, 1981 టెన్త్ బ్యాచ్ విద్యార్థుల ఆధ్వర్యంలో కదిరి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవతరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేశారు. ఆర్డీఓతో పాటు డీఎస్పీ శ్రీలత, మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు, తనకల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎంఎస్ ప్రశాంత్, మున్సిపల్ వైస్ చైర్మన్ అజ్జుకుంట రాజశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన టెన్త్ విద్యార్థులకు మొమెంటోతో పాటు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. హరితనేస్తం సంస్థ వ్యవస్థాపకులు రాయసం హరిప్రసాద్ పాల్గొన్నారు.

పేద విద్యార్థుల అభ్యున్నతికి జగనన్న కృషి



విద్యాకానుక కిట్లు అందజేస్తున్న ఎంపీపీ బగ్గిరి త్రివేణి

బత్తలపల్లి: దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి సీఎం జగనన్న కృషి చేస్తున్నారని ఎంపీపీ బగ్గిరి త్రివేణి అన్నారు. అప్రాచెరువు ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం ఆమె విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ జగనన్న విద్యాకానుక, గోరుముద్ద, అమ్మ ఒడి, మన బడి నాడు–నేడు వంటి పథకాలు పేద విద్యార్థులకు ఎంతో సహాయకారిగా ఉన్నాయన్నారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాల తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షుడు నాగరాజు, ఎంఈఓ చాముండేశ్వరి, సర్పంచు మొర్రెడ్డిగారి శారదమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు అలివేలు మంగమ్మ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఎంపీపీని ఘనంగా సన్మానించారు.

జీవాలకు నట్టల నివారణ మందు తాపించండి



పోట్లమర్రిలో గొర్రెలకు నట్టల నివారణ టీకాలను వేస్తున్న ఏడీ శ్రీనివాసులు

బత్తలపల్లి: గొర్రెలు, మేకలకు తప్పనిసరిగా నట్టల నివారణ మందు తాపించాలని బత్తలపల్లి ప్రాంతీయ పశు వైద్యశాల ఏడీ శ్రీనివాసులు కాపర్లకు సూచించారు. మండలంలోని పోట్లమర్రి గ్రామంలో శనివారం ఆయన నట్టల నివారణ టీకా పంపిణీని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు తాపించడం వల్ల వాటి పొట్టలో ఉన్న ఎలికపాములు, నులిపురుగులు పడిపోయి మేపు బాగా మేస్తాయన్నారు. తద్వారా జీవాలు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. ముచ్చు వ్యాధి, నీలినాలుక వ్యాధి నివారణకు పశువైద్యశాలలో టీకాలు అందుబాటులో ఉందన్నారు. జీవాలకు బీమా చేయించాలని సూచించారు.

సంక్షిప్త సమాచారం

భక్తులతో పోటెత్తిన శ్రీఖాద్రీ ఆలయం

కదిరి టౌన్: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం శనివారం భక్తులతో పోటెత్తింది. కదిరి పరిసరాల ప్రాంతాల నుంచే కాకుండా చిత్తూరు, అనంతపురం, వైఎస్సార్ జిల్లాలతోపాటు కర్ణాటక నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ తీర్థప్రసాదాలు అందజేసి అన్నదానం చేసింది.

రోడ్డు విస్తరణకు నోటీసులు

తాడిమర్రి: మండల కేంద్రం మీదుగా వెళ్తున్న అనంతపురం–పులివెందుల ప్రధాన రహదారి విస్తరణకు సంబంధించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న కట్టడాల యజమానులు 83 మందికి శనివారం రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారు. జూలై 4లోగా ఇళ్లకు సంబంధించి ఆధారాలను తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

పొలం రస్తా సమస్య పరిష్కారం

ముదిగుబ్బ: కొండగట్టుపల్లి గ్రామానికి చెందిన గొల్ల వెంకటరమణ, దళిత మనోహర్ మధ్య పొలం రస్తా వివాదం నెలకొంది. ఈ విషయమై ఇరువురూ పోలీసులను ఆశ్రయించారు. శనివారం పట్నం పోలీసులు, సర్వే సిబ్బంది పొలంలో సర్వే చేసి రస్తా సమస్యను పరిష్కరించారు.

అధిక ఫీజులు అరికట్టండి

కదిరి అర్బన్: కదిరి నియోజకవర్గంలో ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేటు విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శనివారం ఎమ్మెల్యే సిద్దారెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఫీజులు, పుస్తకాలు, యూనిఫాం పేరుతో యాజమాన్యాలు దోపిడీకి పాల్పడుతున్నాయన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

నల్లచెరువు: రోడ్డు ప్రమాదంలో గాయపడిన బొమ్మిరెడ్డిపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు దాసరి శ్రీనాథ్‌రెడ్డిని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి శనివారం గ్రామానికి వెళ్లి పరామర్శించారు. డాక్టర్‌గా తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఎంపీపీ రమణారెడ్డి, మాజీ సర్పంచ్ రవికుమార్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

బస్టాండు వద్ద ప్రైవేటు బస్సులు నిలపొద్దు

కదిరి అర్బన్: ఆర్టీసీ బస్టాండ్ పరిసరాల్లో ప్రైవేటు బస్సులను నిలపకుండా చర్యలు తీసుకోవాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శనివారం డీఎం మైనోద్దీన్, సీఐ మధులకు వినతిపత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ బస్టాండ్ పరిసరాల్లో ప్రైవేటు బస్సులు ఆపి ప్రయాణికులను ఎక్కించుకుంటున్నారని, దీంతో ఆర్టీసీకి తీవ్ర నష్టం వాటిల్లుతోందన్నారు.

ఆర్థికసాయం అందజేత

బత్తలపల్లి: బత్తలపల్లిలో శుక్రవారం రాత్రి ఇరువర్గాల మధ్య జరిగిన దాడుల్లో గాయపడిన మండల నరసింహులు బెంగళూరులో చికిత్స పొందుతున్నాడు. ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు శనివారం ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. వైద్య పరీక్షల నిమిత్తం నరసింహులు భార్య హొసూరమ్మకు రూ.20వేలు ఆర్థిక సాయం అందజేశారు.

ప్రత్యేక పూజలు

తాడిమర్రి: ఏకపాదంపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి మూలవిరాట్‌కు క్షీరాభిషేకం, జలాభిషేకం నిర్వహించారు. తర్వాత వెండి ఆభరణాలు తొడిగి, పూలమాలలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

లైంగిక దాడి కేసులో నిందితుడి అరెస్ట్

కదిరి టౌన్: చిన్నారిపై లైంగికదాడి కేసులో నిందితుడిని పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. సీఐ మధు తెలిపిన మేరకు.. పట్టణంలోని శివారు ప్రాంతంలో 8 సంవత్సరాల చిన్నారిపై అదే ప్రాంతానికి చెందిన రామాంజనేయులు లైంగికదాడి చేశాడు. చిన్నారి తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు టిడ్కో ఇళ్ల వద్ద శనివారం నిందితుడిని అరెస్ట్ చేశారు.

హాస్టల్ వసతికి దరఖాస్తులు

ఓడీ చెరువు: ఓడీ చెరువు బాలుర సంక్షేమ వసతి గృహంలో ప్రవేశానికి ఈ నెల 30 లోగా దరఖాస్తు చేసుకోవాలని అధికారి రవీంద్రానాథ్ రెడ్డి శనివారం తెలిపారు. 3 నుంచి 10వ తరగతి చదువుకుంటున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ బాలురు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 9490593115 నంబర్‌కు సంప్రదించాలన్నారు.

డ్రిప్ పైపులు దగ్ధం

తనకల్లు: నందిగానిపల్లి గ్రామానికి చెందిన బేరిపల్లి రామచంద్రారెడ్డి తన పొలంలో డ్రిప్పు పైపులను తొలగించి పక్కన పెట్టాడు. గుర్తు తెలియని వ్యక్తులు శనివారం పొలం పక్కన నిప్పు పెట్టడంతో గాలికి మంటలు డ్రిప్పు పైపులకు వ్యాపించడంతో అవి కాలి బూడిదయ్యాయి. రూ. 50 వేలు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు వాపోయాడు.

విద్యతో ఉత్తమ భవిష్యత్

కొత్తచెరువు: టెన్త్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులకు రామకృష్ణారెడ్డి ఫౌండేషన్ ప్రోత్సాహకాలు అందజేసింది. కేశాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో టాపర్‌గా నిలిచిన పవిత్రకు రూ. 10వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన దీపికాకు రూ.5వేలు మొత్తాన్ని శాస్త్రవేత్త అమెరికా చెన్నారెడ్డి శనివారం అందజేశారు. ఫౌండేషన్ చైర్మన్ నరసింహారెడ్డి, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు ఇందిరమ్మ, నరేంద్రరెడ్డి, హెచ్‌ఎం రియాజ్ పాల్గొన్నారు.

‘పశుబీమా’ను సద్వినియోగం చేసుకోండి

కనగానపల్లి: వైఎస్సార్ పశుబీమా పథకాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారిణి రమాదేవి సూచించారు. పాడి పశువులు ఉన్న రైతులు రూ.30 వేల బీమా కోసం రూ.960, రూ.15 వేల బీమా కోసం రూ.480 ప్రీమియం చెల్లించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఆర్థికంగా వెనుకబడిన వారికి 60 శాతం పైగా రాయితీ ఉంటుందన్నారు. గొర్రెలు, మేకల కోసం చేసే రూ.6 వేల బీమా కోసం ఏడాదికి రూ.90, రెండేళ్లకు రూ.135, మూడేళ్లకు రూ.188 ప్రీమియం చెల్లించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలు, ఆర్థికంగా వెనుకబడిన వారికి రాయితీ ఉంటుందన్నారు.

పూర్వ ప్రాథమిక విద్యపై ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఎన్‌పీకుంట: ఎన్.పీ.కుంట–1 అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం జన్‌భాగీదారి కార్యక్రమంపై చిన్నారుల తల్లులకు అవగాహన కల్పించి అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నరసమ్మ మాట్లాడుతూ సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరికీ పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాల అవశ్యకతపై అవగాహన కల్పించడానికి జన్‌భాగీదారి కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా చిన్నారులకు ఆటపాటల ద్వారా విద్యను అందిస్తామన్నారు.